సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

ఆదివారం । 17 । డిసెంబర్ । 2023



రూ.1,00116 విరాళం

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి దాట్ల సూర్య అప్పలరాజు (భీమిలి మండలం రాజులవలస) తన భార్య అమ్మాజీ పేరిట శనివారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.



నిత్యాన్నదానానికి రూ.లక్ష

ఇంద్రకీలాద్రి: విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి శ్రీమన్నారాయణ కుటుంబం (రాజమహేంద్రవరం) శనివారం రూ.లక్ష విరాళం సమర్పించింది.

డెల్టాలకు 8,200 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శనివారం 8,200 క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,800, మధ్య డెల్టాకు 400, పశ్చిమ డెల్టాకు 5,000 క్యూసెక్కుల చొప్పున వదిలారు. సముద్రంలోకి 12,124 క్యూసెక్కులు విడిచిపెట్టారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులకు చేరింది.

న్యూస్‌రీల్

అప్పనపల్లి.. ఆధ్యాత్మికతతో శోభిల్లి



అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి ఆలయం శనివారం ఆధ్యాత్మికతతో శోభిల్లింది. ఆలయ ప్రాంగణం గోవిందనామ స్మరణతో మార్మోగింది. తెల్లవారు జామున వేద మంత్రాలు, సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. స్వామివారి సన్నిధిలో నిత్య హోమాన్ని వైభవంగా జరిపించారు. ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న పవిత్ర వైనతేయ గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. స్వామివారికి తలనీలాలు, ముడుపులు, మొక్కుబడులు చెల్లించారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి, తమ కోరిన కోర్కెలు నెరవేరాలని స్వామివారిని వేడుకున్నారు. ఆలయానికి వివిధ సేవల ద్వారా రూ.2.03 లక్షల ఆదాయం సమకూరింది. లడ్డూ ప్రసాదం, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.1.49 లక్షలు, నిత్యాన్నదానానికి రూ.53,244 విరాళంగా వచ్చాయి. 2,985 మంది స్వామివారిని దర్శించుకోగా, 2,163 మంది అన్న ప్రసాదం స్వీకరించారని ఆలయ ఈఓ జి.శ్రీదేవి, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ తెలిపారు.

వెంకటరమణా గోవిందా..
భక్తులతో పోటెత్తిన వాడపల్లి



వాడపల్లిలో ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామివారు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా భాసిల్లుతున్న వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవాచనం తదితర పూజలను వేద పండితులు నిర్వహించారు. ఏడు శనివారాల నోము ఆచరించిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ ఒక్కరోజే దేవస్థానానికి రూ.30,73,635 ఆదాయం సమకూరిందని ఈఓ తెలిపారు. ఆత్రేయపురం ఎస్సై బీవై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ



పథకాలు సాధించిన మృదులతతో ఉపాధ్యాయులు (కుడి నుంచి రెండో విద్యార్థిని)

మలికిపురం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బట్టేలంక విద్యార్థిని రెండు స్వర్ణ పతకాలు సాధించింది. నరసరావుపేటలో జరిగిన అండర్-17 విభాగం అథ్లెటిక్స్ పోటీల్లో బట్టేలంక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.మృదులత లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో స్వర్ణ పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు కడలి నాగరాజు, ఎం.రాంబాబు తెలిపారు. శనివారం ఆమెను పాఠశాల హెచ్ఎం హనుమంతరావు, ఉపాధ్యాయ, సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

వా...కింగే

- ఆరోగ్యానికి నడకే రారాజు
- కరోనా తరువాత పెరిగిన ఆరోగ్య స్పృహ
- పలు రుగ్మతలకు మంచి ఔషధం
- మధుమేహం, రక్తపోటు, గుండె వ్యాధులు దూరం
- నడకపై అవగాహన పెంచుతున్న క్లబ్‌లు

సండే స్పెషల్

సాక్షి, అమలాపురం: 'ఆరోగ్యమే మహాభాగ్యం'.. మన పెద్దలు ఎప్పుడో చెప్పిన అక్షర సత్యం. కరోనా తరువాత ప్రజలకు ఇది మరింత తెలిసి వచ్చిన నిజం. రోగాల బారిన పడి వైద్యుల వద్ద బారులు తీరేకన్నా.. వేలాది రూపాయలు వెచ్చించే కన్నా.. ముందుగా జాగ్రత్త పడడం.. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించడం మంచిది. 'మిత ఆహారం.. శారీరక వ్యాయామం' ఆరోగ్యానికి ప్రథమ ఔషధం. శారీరక వ్యాయామంలో నడక, పరుగు, వివిధ రకాల క్రీడలు, జిమ్‌లలో కసరత్తులు, యోగా వంటి ఎన్నో రకాలున్నాయి. దైనందిన జీవితంలో సైకిల్ తొక్కడం, పొలం, ఇంటి పనులు చేయడం వంటి వాటితో కూడా శారీరక వ్యాయామం పొందవచ్చు. ఎన్ని రకాలుగా శారీరక వ్యాయామం చేసినా అన్నింటి కన్నా మేలైనది 'నడకే'. రోజుకు కనీసం అరగంట నుంచి గంట పాటు నడిస్తే ఆరోగ్యంలో రాజే. అందుకే చాలా మంది వా'కింగ్' అంటారు.

నడకే దివ్య ఔషధం

శీతలం మొదలైంది. శరీరం బిగుసుకుపోతోంది. ఉషోదయ వేళ అలా దుప్పటి తీసి నాలుగు అడుగులు వేస్తే అటు మంత్రముగ్ధులను చేసే ప్రకృతి అందాలను వీక్షించడమే కాదు.. నాలుగు అడుగులు వేయడం ద్వారా ఆరోగ్యపరంగా నాలుగు పదుల ప్రయోజనాలు పొందే అవకాశముంది. ఎక్కువ కాలం ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలనుకుంటే నడకని మించినది మరొకటి లేదు. నడక శరీరాన్ని చురుకుగా ఉంచుతోంది. అందుకే వైద్యులు, నిపుణులు ఉదయం, సాయంత్రం కొంత సమయం నడవాలని చెబుతుంటారు. నడక మొత్తం శరీరాన్ని కదిలిస్తోంది. అన్ని అవయవాలపై ప్రభావం చూపించే వ్యాయామం నడకతోనే వస్తోంది. దీనివల్ల అన్ని అవయవాలు వేగంగా పనిచేయడం ప్రారంభిస్తాయి. రోజూ నడిస్తే మరే ఇతర వ్యాయామం అవసరం లేదని నిపుణులు చెబుతారు. ఏ వయసు వారైనా నడవవచ్చు. నడక బరువును అదుపులో ఉంచుతుంది. రోజూ కేవలం 30 **నిమిషాలు నడవడానికి** కేటాయించడం ద్వారా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. తద్వారా కండరాలు బలోపేతమవుతాయి. శరీర కొవ్వును తగ్గించవచ్చు.



ఈ నడక... ఆరోగ్యం కావాలికనుక



జిల్లాలో ప్రత్యేక వాకింగ్ ట్రాక్‌లు

జిల్లాలో పలుచోట్ల నడిచేవారి కోసం వాకింగ్ ట్రాక్‌లను ఆధునీకరించడం, కొత్త వాటిని నిర్మించడం చేస్తున్నారు. అమలాపురంలో బాలయోగి స్టేడియం, జెడ్పీ ఉన్నత పాఠశాల, ఎస్‌కేబీఆర్ కళాశాలలో వాకింగ్ ట్రాక్‌లు ఉన్నాయి. ఇక్కడకు రోజూ రెండు వేల మంది వరకూ వస్తారని అంచనా. వీటితో పాటు పట్టణంలో ఎర్ర, నల్లవంతెనల మధ్య ఉన్న ఎన్టీఆర్ మార్గ్ వంటి చోట వందల మంది నడకకు వస్తుంటారు. పురుషులు, మహిళలు, పిల్లలు పెద్దఎత్తున వస్తున్నారు. వీటితో పాటు పట్టణ శివారుల్లో వేసిన లే అవుట్లు కూడా నడక దారులుగా మారుతున్నాయి. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక వాకింగ్ ట్రాక్ నిర్మించారు. ఇక్కడ సగటున రోజుకు 600 మంది వరకూ వస్తారు. అంబాజీపేట, కొత్తపేట, రావులపాలెం, పి.గన్నవరం, రాజోలు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో వాకింగ్ చేసే వారు అధికం. రావులపాలెం, మలికిపురం కళాశాలల్లో సైతం వాకింగ్ చేస్తుంటారు. నడిచేందుకు బయటకు వెళ్లలేని వారు ఇళ్లు, జిమ్‌లలో ట్రెడ్‌మిల్ మీద వాకింగ్ చేస్తుంటారు. ఇటువంటి వారి సంఖ్య జిల్లాలో గణనీయంగా పెరుగుతోంది. ఇంట్లో మహిళల కోసం ట్రెడ్‌మిల్ కొనుగోలు చేస్తున్నవారి సంఖ్య అధికమవుతోంది. వీటి ఖరీదు కంపెనీని బట్టి రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకూ ఉంది.

ప్రయోజనాలెన్నో..

- నడక గుండెకు చాలా మేలు చేస్తుంది. నిత్యం నడిచే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువ. నడకతో రక్త ప్రసరణ పెరిగి శరీరంలోని చెడు కొలెస్ట్రాలు తగ్గుతాయి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.
- రోజూ నడవడం వల్ల శరీరానికి ఆక్సిజన్ పుష్కలంగా అందుతుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి.
- జీర్ణవ్యవస్థ బాగా పని చేస్తుంది. పొట్ట శుభ్రంగా ఉంటోంది. రోజూ నడవడం ద్వారా బరువు తగ్గుతారు. శరీరంలో సంతోషకరమైన హార్మోన్లు తయారవుతాయి.
- నడక మనసుకు పదును పెడుతోంది. మెదడును ప్రభావితం చేస్తుంది. నడక మెదడు, నాడీ వ్యవస్థలో ఉండే హార్మోన్లను పెంచడం వల్ల ఒత్తిడిని తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడుతుంది.

వాకర్స్ క్లబ్‌ల ఏర్పాటుతో..

నడకను ప్రోత్సహించేందుకు క్లబ్‌లు దోహపడుతున్నాయి. వాకర్స్ హెల్త్ క్లబ్‌లు పట్టణాల్లోనే కాదు.. పల్లెలకు సైతం విస్తరించాయి. వీటి ద్వారా సభ్యులను చేర్చుకోవడం, అవగాహన సదస్సులు పెట్టి నడక వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడం చేస్తున్నాయి. కొన్ని సంఘాలు నెల నెలా వైద్య శిబిరాలను సైతం నిర్వహిస్తున్నాయి. ఇలా అందరిలో ఆసక్తి నింపుతున్నాయి.



అంబాజీపేట ఉన్నత పాఠశాలలో వాకింగ్ ట్రాక్

శారీరక శ్రమ లేక రోగాలు

శారీరక శ్రమ లేకపోవడం, మారుతున్న వాతావరణం, ఆహారపు అలవాట్ల వల్ల రోగాలు పెరిగిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం లేక ఇటీవల కాలంలో గుండెపోటు, మధుమేహం, రక్తపోటు బారిన పడుతున్న వారు అధికం అవుతున్నారు. ఊబకాయ సమస్యలు పెరిగిపోతున్నాయి. వీటితో పాటు మానసిక ఒత్తిడి కూడా దైనందిన జీవితంలో భాగమైంది.

అన్ని వయసుల వారికీ మేలు



వాకింగ్ వల్ల శరీరంలో శక్తి పెరుగుతోంది. జీర్ణశక్తి మెరుగుపడుతోంది. రక్తనాళాల పనితీరు మెరుగుపడటంతో పాటు వాటిలో ఆక్సిజన్ పెరిగి గుండెకు మేలు చేస్తోంది. జిమ్‌లో కసరత్తు అందరూ చేయలేకపోవచ్చు. అందుకు శరీరం, వయస్సు సహకరించకపోవచ్చు. కానీ వాకింగ్ అన్ని వయసుల వారు చేయవచ్చు.

–కంకిపాటి వెంకటేశ్వరరావు, హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్, యోగా కోచ్, అమలాపురం

ఆరోగ్యానికి దివ్య ఔషధం



మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు రాకుండా వాకింగ్ చాలా వరకూ నివారిస్తోంది. తెల్లవారు జామునే వాకింగ్ చేయడం వల్ల మంచి గాలి పీల్చే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఊపిరితిత్తులకు మేలు జరుగుతోంది. రోజుకు కనీసం 30 నుంచి 45 నిమిషాల పాటు నడిస్తే ఆరోగ్యానికి దివ్య ఔషధంలా ఉంటుంది. నడకపై నేను ఇప్పటి వరకూ వంద పుస్తకాలు రాశాను.

–నల్లా నరసింహమూర్తి (నడక కవి), సాయి సంజీవినీ వాకర్స్ హెల్త్ క్లబ్ సెక్రటరీ, అమలాపురం

ముందుకు నడిపించేది మహిళలే..



ప్రతి కుటుంబం ఆరోగ్య పరిరక్షణలో మహిళల పాత్రే కీలకంగా మారింది. ఇటీవల కాలంలో నడకపై మహిళా చైతన్యం పెరిగింది. అందుకే మహిళా వాకర్స్ క్లబ్‌ల ఏర్పాటు సంఖ్య క్రమంగా పెరుగుతుంది. అమలాపురంలో ప్రత్యేకించి మహిళా హెల్త్ వాకర్స్ క్లబ్‌లోని సభ్యులంతా తమ ఆరోగ్యం కోసం నడవడమే కాదు వారి ఇంట్లో అందరినీ నడిపించే దిశగా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి మహిళ వాకింగ్‌తో పాటు ఏదో వ్యాయామం విధిగా చేసినప్పుడే తద్వారా వారి కుటుంబం, సమాజం ఆరోగ్యం దిశగా అడుగులు వేస్తుంది.

–యర్రమిల్లి రామతులసి, జోన్ చైర్‌పర్సన్, మహిళా వాకర్స్ క్లబ్, అమలాపురం

అభ్యసన సామర్థ్యాలు తెలిపేందుకు సమావేశాలు

జిల్లాలోని 1,579 పాఠశాలల్లో నిర్వహణ

రాయవరం: ఇటీవల నిర్వహించిన సమ్మేటివ్-1 పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు సాధించిన విద్యాభివృద్ధిని, అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలిపేందుకు శనివారం జిల్లా వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. మొత్తం 1,579 ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సమావేశాలు జరిపారు. ఫార్మేటివ్ అసెస్‌మెంట్-1, 2 పరీక్షల్లో కూడా ఇదే తరహాలో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ, విద్యా పరిశోధన మండలి విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు ఈ సమావేశాలు జరిగాయి. పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశాలకు మంచి స్పందన లభించింది. విద్యార్థులు సాధించిన ఫలితాల ఆధారంగా వారి అభ్యసనా సామర్థ్యాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు. తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకునేందుకు తల్లిదండ్రులూ ఆసక్తి కనబర్చారు. మూల్యాంకనం చేసిన పరీక్ష పత్రాలను తల్లిదండ్రులకు ఇవ్వడమే కాకుండా, విద్యార్థులు మార్కులు సరిచూసుకునేందుకు వారికి అందజేశారు.



రామచంద్రపురంలోని అడపావారి సావరం బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశం

సెల్ఫీ విత్ స్టూడెంట్స్

ఇదిలా ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు సెల్ఫీలు తీసుకున్నారు. వారిని విద్యాపరంగా ప్రోత్సహించడంతో పాటు, మిగిలిన విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు రాష్ట్ర విద్యాశాఖ సెల్ఫీ విత్ స్టూడెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకూ ఆయా సబ్జెక్టుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు సెల్ఫీలు తీసుకుని, వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారు. తద్వారా ప్రతిభ చాటిన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని, మిగిలిన వారిలో పోటీతత్వం పెరుగుతుందని ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

రహదారుల అభివృద్ధే ధ్యేయం

మంత్రి పినిపే విశ్వరూప్

ఉప్పలగుప్తం: గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని ఎస్.కొత్తపల్లి పంచాయతీ పరిధి రాఘవులపేట నుంచి ఎస్.యానం వరకూ రూ.2.6 కోట్లతో ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణానికి మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. మొత్తం ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్డును అభివృద్ధి చేస్తున్నట్టు మంత్రి వివరించారు. దీంతో పాటు ఉప్పలగుప్తం నుంచి వానపల్లిపాలెం మీదుగా ఎస్.కొత్తపల్లి వరకూ సుమారు నాలుగు కిలోమీటర్ల మేర పాడైన రోడ్డును నూతన టెక్నాలజీతో జనవరిలో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ కేఎస్ రాఘవరావు, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ, నాయకులు బొడ్డు బుజ్జి, కుంచే చిన్ని, అంగాని సాంబశివరావు, రాంబాబు, కొంకి బాలకృష్ణ, వెంకట బాబ్జీ, భగవాన్‌దాస్, కోలా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్.కొత్తపల్లిలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

ఆర్టీసీ బస్సులో నెక్లెస్ చోరీ

ముమ్మిడివరం: కాకినాడ నుంచి అమలాపురం వెళ్లిన ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికురాలి ఐదు కాసుల నెక్లెస్ చోరీకి గురైంది. ముమ్మిడివరం పోలీసుల కథనం ప్రకారం.. శనివారం కాకినాడకు చెందిన నల్లం కృష్ణవేణి అక్కడ బస్సు ఎక్కి ముమ్మిడివరంలోని కొండాలమ్మ చింత వద్ద దిగింది. అయితే తన హ్యాండ్ బ్యాగ్ జిప్ తెరిచి ఉండడంతో నెక్లెస్ చోరీకి గురైనట్టు గుర్తించింది. వెంటనే అక్కడే ఉన్న ఆటో ఎక్కి బస్సును అనుసరించి ఆపింది. బస్సులోకి ఎక్కి తోటి ప్రయాణికులను ఆరా తీసింది. అయితే బస్సులో కృష్ణవేణి కూర్చున్న సీటు వెనుక ఇద్దరు వ్యక్తులు కొండాలమ్మచింత నుంచి కిలోమీటరు దూరంలో ఉన్న నల్లతూము వంతెన వద్ద దిగినట్టు చెప్పారు. దీంతో బాధితురాలు ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

విజిలెన్స్ దాడులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): తూర్పు గోదావరి జిల్లాలో పలు రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలపై రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం దాడులు చేశారు.

- స్థానిక సిటీ హాస్పిటల్ రోడ్డులోని సురుచి ఫుడ్స్‌పై దాడి చేసి, కేకులకు ఇస్తున్న బిల్లులపై తూకం లేకపోవడంతో తూనికలు – కొలతల అధికారులు కేసు నమోదు చేశారు. అలాగే, బాదంగీర్ బాటిల్స్‌పై తయారీ వివరాలు లేకపోవడం, నాన్ స్టాండర్డ్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ వాడకం, ఆహారం తయారీకి వాడుతున్న వెనిగర్, ప్రీమియర్ కుకింగ్ సేక్ బాటిళ్ల స్టాక్ గడువు ముగియడంపై మరో మూడు కేసులు నమోదు చేశారు.
- స్థానిక జేఎన్ రోడ్డులోని సితార రెస్టారెంట్‌లో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తుల నిల్వలను గుర్తించి కేసు పెట్టారు.
- తాడితోటలోని చందన ఫుడ్స్‌లో ప్యాకేజ్డ్ ఫుడ్స్‌పై తయారీ వివరాలు లేకపోవడంతో 3, నాన్‌స్టాండర్డ్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ వాడకంపై 1, గడువు ముగిసిన 5 రకాల ఆహార ఉత్పత్తులను గుర్తించి 1 చొప్పున కేసులు నమోదు చేశారు.
- రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఎడిబుల్ ఆయిల్స్‌లో టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ రీడింగ్ 25 శాతం లోపు ఉండాలని, అయితే అంతకు మించి ఉంటున్నాయని రీజినల్ విజిలెన్స్ ఇన్‌చార్జి ఎస్పీ ఎ.సురేష్‌బాబు తెలిపారు.

పాఠశాల స్థాయిలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు



పాఠశాల స్థాయిలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు

రాయవరం: జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్)ను ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో ప్రత్యేక ప్రదర్శనలు జరిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వ్యక్తిగత, గ్రూపు, ఉపాధ్యాయుడి విభాగాల్లో ఈ ప్రాజెక్టులు రూపొందించారు. అలాగే పాఠశాలల్లో ప్రత్యేకించి అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల్లో ప్రాజెక్టులను కూడా ప్రదర్శించారు. హెచ్ఎంల నేతృత్వంలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా 224 ప్రభుత్వ ఉన్నత, 88 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ నెల 19న మండల స్థాయిలో నిర్వహించే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల్లో వీటిని ప్రదర్శిస్తారు. మండల స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ ప్రాజెక్టులు జిల్లా స్థాయి ప్రదర్శనకు వెళ్లనున్నాయి. అటల్ ల్యాబ్ పాఠశాలల నుంచి ఒక్కో ప్రాజెక్టు జిల్లా స్థాయికి వెళ్లనుంది.

గ్రూప్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, అమలాపురం: గ్రూప్-1, 2 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణకు జిల్లాలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ పిల్లి సత్యరమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-2కు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 27వ తేదీ నుంచి 50 రోజుల పాటు 100 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్, స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. అలాగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తులు అందించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి నెల 5వ తేదీ నుంచి 60 రోజుల పాటు 60 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ, స్టైపెండ్, స్టడీ మెటీరియల్ ఇస్తామన్నారు. శిక్షణకు అభ్యర్థుల ఎంపిక డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రాతిపదికన ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల నకళ్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు రూ.10 స్టాంపులు అంటించిన సొంత చిరునామా గల కవరు దరఖాస్తుకు జతపర్చాలన్నారు. దీనిని ఈ నెల 25 లోగా సంచాలకులు వెనుకబడిన తరగతుల అధ్యాయన కేంద్రం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కాంపౌండ్, వై.జంక్షన్ దగ్గర రాజమహేంద్రవరం వారికి పంపాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ సాధికార అధికారి వై.సాంబమూర్తి తెలిపారు.

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీకు నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 70133 34629 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే.

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రామచంద్రాపురం	రూ. 570/-	గన్నవరం	రూ. 580/-
మండపేట	రూ. 600/-	కొత్తపేట	రూ. 880/-
అమలాపురం	రూ. 1,025/-	ముమ్మిడివరం	రూ. 635/-
రాజోలు	రూ. 530/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

17-12-2023

మెట్టు మెట్టుకూ మొక్కుతూ...

- మది మురిసేలా సత్యదేవుని మెట్లోత్సవం
- రత్నగిరి సోపానాలకు భక్తుల నీరాజనం

అన్నవరం: రత్నగిరి వాసుని మెట్లోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల ప్రారంభానికి ఒకరోజు ముందు ఈ మెట్లోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిని పురస్కరించుకుని మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రతి సోపానానికి పసుపు, కుంకుమ పెట్టి ప్రసాదాలు నివేదించి హారతి ఇచ్చి పూజించారు. ఆ మెట్ల పైనుంచి సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్లను పల్లకిపై మేళతాళాల నడుమ ఊరేగింపుగా దేవస్థానానికి తీసుకువచ్చారు. ఉదయం 8.30 గంటల నుంచి పది గంటల వరకూ ఈ కార్యక్రమం జరిగింది. రత్నగిరి కొండ దిగువన తొలిపావంచా నుంచి కొండపై సత్యదేవుని దేవస్థానం వరకూ ఉన్న 450 మెట్లు భక్తుల నీరాజనం అందుకున్నాయి. ప్రతి మెట్టు సాక్షాత్తూ సత్యదేవుడి రూపంగా భావించిన భక్తులు వాటికి పుష్పాంజలి సమర్పించి హారతి ఇచ్చి భక్తపారవశ్యంలో మునిగితేలారు.

అమ్మవార్లకు పూజలతో ప్రారంభం

ఉదయం 7.30 గంటలకు సత్యదేవుడు, అనంత లక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్లను పల్లకిపై కొండ దిగువకు తీసుకువచ్చి అన్నవరం గ్రామంలో ఊరేగించారు. అనంతరం తొలి పావంచా వద్దకు తీసుకువచ్చి అక్కడ పండితులు ప్రత్యేక



మెట్లోత్సవం సందర్భంగా సత్యదేవుడు, అమ్మవార్లకు పూజలు చేస్తున్న పండితులు



కొబ్బరికాయ కొట్టి మెట్లోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఈఓ శ్రీనివాసమూర్తి దంపతులు

పూజలు చేశారు. తర్వాత కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఉన్న తొలి మెట్టును ముత్తయిదువులు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించగా పండితుల మంత్రోచ్చారణల మధ్య దేవస్థానం ఇన్‌చార్జి ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి దంపతులు కొబ్బరికాయ కొట్టి హారతి ఇచ్చి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం దేవస్థానం ఏసీ రమేష్‌బాబు దంపతులు, ఇతర సిబ్బంది మెట్లకు పూజలు చేశారు. తర్వాత ముత్తయిదువులు ప్రతి మెట్టును పసుపు కుంకుమ, పూలతో అలంకరించగా, పండితులు మెట్లోత్సవాన్ని కొనసాగించారు. స్వామి, అమ్మవార్లను ఆ మెట్ల మీదుగా మేళతాళాల మధ్య పల్లకిపై ఊరేగిస్తూ ఆలయం వద్దకు తీసుకువెళ్లారు. దేవస్థానం ఫార్మసీ సూపర్‌వైజర్



మెట్లకు పసుపు రాసి కుంకుమ పెడుతున్న మహిళలు

వి.మాధవి, మహిళలు తొలి పావంచా నుంచి సత్యదేవుని ప్రధానాలయం వరకూ ప్రతి మెట్టుకు పసుపు రాసి బొట్టు పెట్టి హారతి ఇచ్చారు. సత్యదేవుని ఆలయ వేదపండితులు యనమండ్ర శర్మ, గంగాధరభట్ల గంగబాబు, చిట్టి శివ, రమేష్, ప్రధానార్చకులు ఇంద్రగంటి నరసింహమూర్తి, కోట సుబ్రహ్మణ్యం, వైదిక కార్యక్రమాల పర్యవేక్షకుడు నాగాభట్ల కామేశ్వరశర్మ, కల్యాణబ్రహ్మ ఛామర్తి కన్నబాబు, పురోహితులు పాలంకి పట్టాభి, అర్చకస్వాములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏఈఓ కృష్ణారావు, జగ్గారావు, సూపరింటెండెంట్‌లు అనకాపల్లి ప్రసాద్, బలువు సత్యశ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మొదలుకుని రోజూ ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకూ అన్నవరం పురవీధుల్లో సత్యదేవుడు, అమ్మవార్లను పల్లకిపై ఊరేగిస్తారు. సంక్రాంతి వరకూ ఈ కార్యక్రమం నిర్వహించున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

- ఎస్ఈబీ ఏఈఎస్ అజేయ్‌కుమార్ సింగ్ హామీ
- ఆందోళన విరమించిన బాధితులు

తుని: సారా కేసులో అరెస్టయిన పెదపాటి రత్నం మృతిపై సమగ్ర విచారణ చేసి తుని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకుంటామని ఎస్ఈబీ ఏఈఎస్ అజేయ్‌కుమార్ సింగ్ హామీ ఇచ్చారు. దీంతో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట మృతిరాలు రత్నం కుటుంబ సభ్యులు, బంధువులు కొనసాగించిన ఆందోళనను విరమించారు. తుని పట్టణం కొండవారిపేటకు చెందిన పెదపాటి రత్నంను ఇటీవల సారా కేసులో అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. శుక్రవారం ఆమెకు బెయిల్ మంజూరు కాగా బయటకు వచ్చే సమయంలో కుప్పకూలిపోయింది. ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో రత్నం కుమారుడు సత్తిబాబు, బంధువులు తుని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ఆందోళనకు దిగారు. తన తల్లి మృతికి సీఐ శ్రీనివాస్ కారణమని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం బాధితులతో ఎస్ఈబీ ఏఈఎస్ అజేయ్‌కుమార్ సింగ్, తుని పట్టణ, రూరల్ సీఐలు గీత రామకృష్ణ, సన్యాసిరావు చర్చించారు. బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో బాధితులు మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లారు. దీంతో 12 గంటల ఉత్కంఠకు తెరపడింది.

ప్రతిభ చాటితే క్రీడల్లో విజయం

గండేపల్లి: విద్యార్థులు ప్రతిభ చాటితే క్రీడల్లో విజయం సాధించవచ్చని జేఎన్‌టీయూకే ఇంటర్ కాలేజీస్ సెక్రటరీ జీపీ రాజు, ఆదిత్య కళాశాలల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరుగనున్న 11వ జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2023–24 పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 238 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ఇందులో పురుషులు 169 మంది, మహిళలు 69 మంది, కోచ్‌లు 15 మంది, ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు 18 మందికి అన్ని వసతులు కల్పించామన్నారు. అంతా స్నేహపూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఆదిత్య ఫిజికల్ డైరెక్టర్ జీవీ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 21 మంది ఆదిత్య ఫిజికల్ డైరెక్టర్ల పర్యవేక్షణలో పోటీలు న్యాయబద్ధంగా జరుగుతాయన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదిత్య కళాశాలల ప్రిన్సిపాల్ డోలా సంజయ్.ఎస్, ఆదిరెడ్డి రమేష్, డీన్ జేడీ వెంకటేష్, వివిధ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల గ్రంథాలయ అధికారి కె.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బెలూన్లు వదిలి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఆదిత్య కళాశాలల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి

పాత సామాన్ల షాపులో పేలుడు

టబ్ పేలడంతో యువకుడి మృతి

అన్నవరం: కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో భారీ పేలుడు సంభవించి, ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. అన్నవరం ఎస్సై కిశోర్ కథనం ప్రకారం.. అన్నవరంలోని కొత్తపేట వద్ద ఉన్న పాత సామాన్ల షాపులో మూతపెట్టి ఉన్న ఒక పాత టబ్ శనివారం సాయంత్రం హఠాత్తుగా పేలిపోయింది. లారీ టైరు పేలినట్టుగా వచ్చిన ఆ శబ్దం విని చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు. కొంతసేపటికి వెళ్లి చూడగా అందులో పని చేస్తున్న కె.లక్ష్మణ్ (20) అక్కడికక్కడే మృతి చెంది కనిపించాడు. పేలిన టబ్ అవశేషాలు ఆ యువకుడి శరీరంలో బలంగా గుచ్చుకుపోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ టబ్‌లో గతంలో రసాయనాలు నిల్వ చేసి ఉండవచ్చని, చాలా కాలం నుంచి మూతపెట్టి ఉండటంతో అందులో గ్యాస్ నిండిపోయి ఒక్కసారిగా పేలిపోయి ఉంటుందని భావిస్తున్నట్టు ఎస్సై కిశోర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదికలో పూర్తి వివరాలు తెలుస్తాయని ఎస్సై చెప్పారు. తొండంగి మండలం రావికంపాడు గ్రామానికి చెందిన మృతుడు లక్ష్మణ్‌ది పేద కుటుంబం. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. వారికి ఒక కుమార్తె, ఇద్దరు మగ కవల పిల్లలు. కవలల్లో లక్ష్మణ్ ఒకడు. కుటుంబం కోసం అన్నవరంలోని పాత సామాన్ల దుకాణంలో అతడు పని చేస్తున్నాడు. లక్ష్మణ్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



మృతుడు లక్ష్మణ్(ఫైల్)



మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

రేపటి నుంచి జిప్‌మెర్ ఓపీ సేవలు ప్రారంభం

యానాం, ఉమ్మడి తూర్పుగోదావరి ప్రజలకు వైద్యం

యానాం: కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు రూ.40 కోట్లతో యానాంలో నెలకొల్పిన జవహర్‌లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ (జిప్‌మెర్) మల్టీ స్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్ ద్వారా ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి ఓపీ (అవుట్ పేషెంట్) సేవలు అందించనున్నారు. ఈ విషయాన్ని శనివారం పుదుచ్చేరి జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ అగర్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక్కడ మెడిసిన్, సర్జరీ, ఆర్థోపెడిక్, ప్రసూతి, గైనకాలజీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రోగులు తమ పేర్లను ఓపీడీ విభాగ సమయాలైన ఉదయం 8 గంటల నుంచి 10.30 వరకూ అన్ని పనిదినాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం అత్యవసర కేసులు, ఎంఎల్‌సీ, ఇన్ పేషెంట్ సేవలు అందుబాటులోకి రాలేదన్నారు. ఆపరేషన్ థియేటర్లు, ఇతర సౌకర్యాలు పూర్తయిన వెంటనే ఇన్ పేషెంట్ సేవలు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ప్రస్తుతం అవుట్ పేషెంట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ యానాంతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులు సైతం సేవలు పొందవచ్చని ఆయన తెలిపారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వులు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ రావులపాలెం.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 13.12.2023 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) మొండ్రేటి సత్య శేషు నారాయణ స్వామి, తండ్రి. వెంకటేశ్వర స్వామి, కోకోనట్ బిజినెస్, డి.నెం.5-238/2, పోస్టల్ కాలనీ, శ్యామలా నగర్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా. 2) మొండ్రేటి పద్మావేణి, భర్త. వెంకటేశ్వర స్వామి, డి.నెం.5-238/2, పోస్టల్ కాలనీ, శ్యామలా నగర్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా. 3) నూలు రాఘవేంద్ర, తండ్రి. కోదండ రాముడు, జ్యూస్ పార్లర్ బిజినెస్, డి.నెం.1-85, మెయిన్ రోడ్డు, వాడపల్లి-534350, కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RVPLMTF2205190003 కు రూ.35,09,943/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది.03.07.2023	13.12.2023

మొండ్రేటి పద్మావేణి, భర్త. వెంకటేశ్వర స్వామి గారు తనఖా చేసిన రిజిస్టర్డ్ దస్తావేజు నెం.5148/2022 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ అమలాపురం కోనసీమ జిల్లా, మల్కిపురం సబ్-జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామ పంచాయితీ, అంతర్వేది గ్రామ ఖాతాలు, జిరాయితీ మెట్ట భూమి ఆర్ ఎస్ నెం.690/4 ప్రకారం విస్తీర్ణం ఎకరా 0.55 సెంట్లులోని ఎకరా 0.49 సెంట్లు లేదా 2371.6 చ॥గ॥లు లేదా 1982.958 చ॥మీ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : పిల్లా రాజశేఖర్ గారి భూమి, దక్షిణం : పిల్లా రాజశేఖర్ గారి భూమి, పడమర : పిల్లా రాజశేఖర్ మరియు ఎస్. హనుమంత రావు గార్ల భూమి, ఉత్తరం : పంచాయితీ రోడ్డు.

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరుపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

తేది : 13.12.2023, స్థలం : రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వులు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ రాజమండ్రి-1.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 13.12.2023 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకోబడిన తేది
1) పకీర్ల జాన్ హైజె, తండ్రి. పరం జ్యోతి, జాయ్ హాస్పిటల్ & మెడికల్స్, డి.నెం.36-24-31/2, సారవపల్లి వారి వీధి, స్టేడియం రోడ్డు, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా. 2) వీర మెర్సి జాయ్, భర్త. పకీర్ల జాన్ హైజె, మెడికల్ బిజినెస్, డి.నెం.12-2416/1, గోకవరం బస్టాండ్, అమర్ ఐ హాస్పిటల్ దగ్గర, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా. 3) గుర్రం విజయ్ బాబు, తండ్రి. మధుసూదన రావు, బైక్ కన్సల్టెన్సీ బిజినెస్, 74-12-4/2, ఎపిఐ రోడ్డు, వివిఐ రెసిడెన్సీ, ప్రకాష్ నగర్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RAJA2TF2012260009 కు రూ.38,40,678/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల నలభై వేల ఆరు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది.20.07.2023	13.12.2023

వీర మెర్సి జాయ్, భర్త. పకీర్ల జాన్ హైజె గారు తనఖా చేసిన రిజిస్టర్డ్ దస్తావేజు నెం.3918/2020 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ మల్కిపురం తూర్పు గోదావరి జిల్లా, మల్కిపురం సబ్-జిల్లా, మల్కిపురం మండలం, శంకరగుప్తం గ్రామపంచాయితీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.393/11 ప్రకారం మొత్తం విస్తీర్ణం ఎకరా 6.32 సెంట్లు ఉప-విభజన చేసిన తరువాత ఆర్.ఎస్.నెం.393/11సి ప్రకారం విస్తీర్ణం ఎకరా 0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥లులోని స్థలం ఎసిసి షీట్ షెడ్‌తో కలదు. హద్దులు : తూర్పు : 14 అ॥ల రోడ్డు కొంతవరకు మరియు వర్రె సత్యనారాయణ గారి స్థలం కొంతవరకు, దక్షిణం : 14 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : చెవ్వకుల విల్సన్ గారికి చెందిన స్థలం, ఉత్తరం : చెవ్వకుల విల్సన్ గారికి చెందిన స్థలం.

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరుపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

తేది : 13.12.2023, స్థలం : రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ డిస్ట్ ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2287]

Real Estate

REAL ESTATE

FLAT FOR SALE

■ RUDA & RERA Approved Gated Community Appartments 100% Bank Loan సదుపాయంతో మరియు 3 సం॥ Rental Agreementతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ఫోన్ : 99595 11333, 99519 53333 [V-2300]

■ 2 B/R Luxury Indp. Floor Behind KLM Shopping Mall, Tilak Road Rajamundary. Contact : 93937 43734 [V-11434]

■ Ramaraopeta Opposite Vivekananda park Raghava Hospital Road 3 BHK Flat South Facing. Ph : 63053 76347 [V- 2314]

■ రాజమండ్రి, హుకుంపేట, రైల్వే స్టేషన్ రోడ్‌లో V.V. నగర్‌నందు 1200Sft, 3BHK ఫ్లాట్ కార్ పార్కింగ్, మంచినీరు, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకము. UDS.23.9 చ॥గ॥. ఫోన్: 99128 12521, 99481 36656 F [V- 2265]

■ 30 లక్షలకే పూర్తి ఫైనాన్స్‌తో పెద్దాపురం సుధ కాలనీలో 3BHK Flat 1200 Sft. కార్ పార్కింగ్‌తో. వివరములకు సంప్రదించండి. ఫోన్ 94403 03936 [V- 2309]

HOUSE FOR SALE

■ కాకినాడ మాధవపట్నం జగన్నాథ ప్రశాంత ఆశ్రమం దగ్గర N/F రెండు 140 గ॥లలో బిల్డింగ్స్ కట్టి ఇవ్వబడును. & సాయిబాబా గుడి వద్ద S/E కార్నర్‌లో 130 గ॥లు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అవుతున్నది. ఫోన్ : 73872 75557 [V- 2293]

■ నడకుదురులో గజం 10,000/- నుండి 13,000/- విలువ గల వెస్ట్ ఫేసింగ్ 129 గజాల్లో బిల్డింగ్‌లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 93811 71019, 83091 87875 [R-1897]

■ రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్ రుడా అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్ వంటి సదుపాయాలతో స్థలములు అమ్మకం. గ॥ 12,900/- మరియు ఇండిపెండెంట్ హౌస్ 44 లక్షలు మాత్రమే. 90% బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ : 98850 28899, 98493 74675 [R-4677]

LAND FOR SALE

■ Rajahmundry Dist Court Near RMC Indp House (Old) 200Sq.yards W/S Corner. Clear Title For sale Rs 80K Per Sq Yard. Negotiable. Ph: 9396227769 [H-189532]

PLOT FOR SALE

■ విజయవాడ YSR జంక్షన్ 1 టౌన్ దగ్గరలో MSR డెవలపర్స్ వారి వెంచర్‌లో కరెంటు, తారు రోడ్డు సౌకర్యంతో వెస్ట్ బైపాస్ అనుకొని 100 గజాల నుండి గజం 10,999/- ✆ 96767 80839, 96425 51617 [B-1263185]

■ పెద్దాపురం ADB రోడ్ ఫెన్సింగ్‌తో KAUDA & RERA అప్రూవ్డ్ ప్లాట్లు, 36 నెలలు సులభ వాయిదా పద్ధతిలో అమ్మకం. సంప్ర : 78425 65555 [V- 1902]

■ కాకినాడ మధురానగర్ లక్ష్మీ గణపతి గుడి దగ్గర 330E నడకుదురు పెట్రోల్ బంక్ Opp. వీధిలో w205 చీడిగ గుడాల సత్రం 123N సంప్ర: 9848532848 [C-777274]

TO-LET

■ ముమ్మిడివరం మెయిన్ సెంటర్ నేషనల్ హైవేకు ఆనుకుని 15 సెంట్లులో 2000 Sft విశాలమైన ఓపెన్ స్లాబ్ బిల్డింగ్, గొడౌన్స్, షోరూమ్స్, మాల్స్‌కు అద్దెకు. సంప్ర॥ 96765 53767 [R- 1151430]

Services

■ ఉమ్మడి తూ॥గో॥జిల్లా & కాకినాడ నందు నడవలేని స్థితిలో మంచంపై ఉన్న పేషెంట్స్‌కి నీరుడు గొట్టం మార్చాలన్న దీర్ఘకాలపు పుండ్లకు డ్రెస్సింగ్ చేయాలన్న మరే మెడికల్ సహాయం కొరకు ఐయిన సంప్రదించండి ✆ : 98485 12823 [R-1151835]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

TOURS & TRAVELS

■ నర్మదానది పుష్కరాలకు రైలు యాత్ర. 3.5.24 తేది. 6రోజులు. టికెట్ 1కి 9000/-. 14రోజులు. టికెట్ 1కి 22500/-. వివరాలకు సంప్ర: కె.వాసు. నెల్లూరు. 94913 40504. [NA-22963]

MARRIAGE SERVICE

■ కాపు, తెలగ, తూర్పుకాపు, నాయుడులు లకు పెళ్ళి సంబంధాలు చూపబడును. కాపు మ్యారేజ్ బ్యూరో రిజిస్ట్రేషన్ ఫీజ్ - 500/- ఈ ఫోన్ నెంబర్‌కి సంప్ర : 82973 76762, 70132 05117 [V- 797037]

■*** కార్తీక వనభోజనాలకు, ఇతర విందులకు, టిఫిన్ & భోజనం ఏర్పాటు • ఫంక్షన్ హాల్స్/ స్థిరాస్తి / ఫైనాన్స్/యాత్రలు / హిందూ వివాహ వేదిక ఏర్పాటు. ✆ : 94912 91376 [R-201]

Wanted

■ గుడ్‌న్యూస్ ప్రస్తుతం పదవులు విరమణ భాగా ఉన్నవాళ్ళు రిటైర్ అయిన వాళ్ళు హైరెండ్స్ ఇంటర్వ్యూ భాగా ఉన్నవాళ్ళు ఉత్సాహంగా పని చేసేవాళ్ళు ప్రముఖ ప్రాజెక్ట్ వర్క్‌లో ప్రతి నెల డబ్బులు సంపాదించుటకి సువర్ణావకాశం. వివరాలకు సంప్రదించండి. Cont: ✆ : 96525 88715 [R-6366]

■ అనపర్తి ద్వారపూడి నందు సెక్యూరిటీ గార్డులు జీతం 11,000, సెక్యూరిటీ సూపర్‌వైజర్ జీతం 15,000 కావలెను. 8 గం॥ డ్యూటీ. సెల్ : 96522 44848, 88857 67111 [R-310]

■ వర్క్ ఫ్రం హోమ్. డిజిటల్ వర్క్. వయస్సు 18 to 55 మధ్య. Qul: 10th/ ఇంటర్ / డిగ్రీ ఆపైన. Part/Full అవకాశం. Devileela ✆ 76720 64717 [B-1]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ ఇంటి వద్ద నుండి పనిచేయండి, అదనపు ఆదాయం పొందండి. గృహిణులు, విద్యార్థులు, ఉద్యోగులు, Retd. పర్సన్స్, వ్యాపారస్తులు సంప్రదించండి. ✆ 90631 31132 [B-2342]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18k. ఫోన్: 9160900024 / 9640400073. [HA-953]

■ పనిమనుషుల (ఆడవారు) కావలెను. ఇంట్లోనే ఉండిపోయి వంట, ఇంటిపనులు, పిల్లల్ని చూసు కోవాలి. వయస్సు : 20-40. అనుభవం తప్ప నిసరి. మంచి జీతం. హైదరాబాద్ : 94945 30992 [V-2308]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడికేర్‌టేకర్స్, లేడీనర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-12583]

■ Wanted Teaching Staff for Pre-Primary, Primary, Mother Teachers, High School English, Hindi, Social. For Ravindra Bharati School, Savithri Nagar, Rajahmundry. Cont: 91549 06026, 88972 90248, 80966 99583 [R-6382]

■ రాజమండ్రిలో మెడికల్ షాపులో పనిచేయుటకు సర్టిఫైడ్ ఫార్మాసిస్ట్ కావలెను. (స్త్రీ/పు) కాంటాక్ట్ సంప్ర: 98480 01800, 99896 90077 [C-777266]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221888]

■ మెకానిక్స్, మెకానిక్ హెల్పర్స్ కావలెను. జీతం: రూ.15,000/- నుండి రూ.20,000/- వరకు. Cont: శ్రీ దేవి హోండా, అథరైజ్ డీలర్. హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888. [R-162]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు, టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 92814 52830, 92814 52840. [B-1255408]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్ వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221948]

■ ఆటోమేటిక్ (WTC) (ATP) వెండింగ్ మెషిన్స్ వాటర్, టీ, కాఫీ, బాదంమిల్క్, లెమన్‌టీ, బిస్కెట్ ప్యాకెట్ మరియు 4 ఫేవర్స్ పాప్‌కార్న్, ప్రతిరోజు మంచి ఆదాయం 6281971841 చానల్ పార్ట్‌నర్స్, మార్కెటింగ్ టీమ్ కావలెను. [H-788223]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

■ ప్రముఖ టెలీకామ్ టవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ కొరకు ఈ క్రింద పనులు చేయుటకు అర్హత మరియు అనుభవం కల కాంట్రాక్టర్స్ కావలెను. 1. GI ఫ్లాట్ బార్స్‌తో ఎర్త్ పిట్ తయారు చేయుట మరియు ఎలక్ట్రికల్ ఎర్తింగ్. 2.ఫౌండేషన్ బెడ్ పై టెలీకామ్ ఎక్విప్మెంట్ ఇన్స్టలేషన్. 3.సోలార్ ట్రాకర్ మరియు ప్యానెల్స్ ఇన్స్టలేషన్. 4.కేబుల్ లేయింగ్ మరియు టెర్మినేషన్. 5.టవర్ నుండి ఎర్త్ పిట్ వరకు ఎర్త్‌స్ట్రిప్ రన్ చేయుట మరియు ఏవియేషన్ లాంప్ ఫిక్స్ చేసి కేబుల్ రన్ చేయుట. సంప్రదించండి. ✆ 88869 54499, 91604 42234. [OA-334]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలికాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V- 797029]

■ ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కం॥లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Female/Male) కావలెను. డిగ్రీ 1 సం॥ Exp, జీతం : 12,000-15,000 + ఇన్సెంటివ్. ✆ : 99851 59888 [R-152]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం- 9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట : సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010